## కరాటేలో ఆరు గోల్డ్ మెడల్స్

విద్యార్థులకు మెడల్స్‌ను ప్రదానం చేస్తున్న నగర మేయర్

ఉండవెల్లి, డిసెంబర్ 3: ఏపీలోని కర్నూలు జిల్లాలో నిర్వహించి సౌత్ ఇండియా చాంపియన్ మేయర్ కప్ కరాటే పోటీలో ఆరు గోల్డ్ మెడల్స్, మూడు సిల్వర్ మెడల్స్, ఎనిమిది కాంస్య మెడల్స్‌ను సాధించినట్లు కేజీబీవీల జిల్లా సేక్టోరియల్ అధికారి పర్జినాబేగం తెలిపారు. పోటీల్లో కర్ణాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ నుంచి విద్యార్థులు పాల్గొనగా.. ఉండవెల్లి మండలం కలుగోట్లలోని కేజీబీవీ పాఠశాల 7,8,910వ తరగతికి చెందిన 17మంది విద్యార్థులు పాల్గొని విజయం సాధించారు. గోల్డ్ మెడల్స్ సాధించిన పావని, వైష్ణవి, దీక్ష, దాక్షయని, నందిని, శ్రావణి ఉన్నారు. అలాగే సిల్వర్ మెడల్స్ సాయితేజ, మానస, రేణుక, కాంస్య మెడల్స్ వైష్ణవి, కావేరి, భీమేశ్వరి, నిక్షిత, అమృతరాణి, ఖాజబీ, తేజశ్వరికి కర్నూలు మేయర్ మెడల్స్ ప్రదానం చేశారు. కార్యక్రమంలో కరాటే మాస్టర్ రాము, పీఈటీ అరుణతార పాల్గొన్నారు.

## జూరాలకు స్వల్ప వరద

ధరూరు, డిసెంబర్ 3: ప్రియదర్శిని జూరాల ప్రాజెక్ట్‌కు ఎగువనుంచి స్వల్పంగా వరద ప్రవాహం కొనసాగుతున్నది. ఇన్‌ఫ్లో 1,487 క్యూసెక్కులు వస్తుండగా.. ఎడమ కాల్వకు 390 క్యూసెక్కులు, కుడి కాల్వకు 338 క్యూసెక్కులు విడుదల చేస్తూ మొత్తం అవుట్‌ఫ్లో 816 క్యూసెక్కులుగా నమోదైంది. ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటిమట్టం 7.740 టీఎంసీలు కాగా 4.033 టీఎంసీల నీటిమట్టం ప్రాజెక్ట్‌లో నిల్వ ఉన్నది.

## ఆర్డీఎస్ ఆనకట్టకు స్థిరంగా వరద

అయిజ, డిసెంబర్ 3: కర్ణాటకలోని ఆర్డీఎస్ ఆనకట్టకు వరద నిలకడగా కొనసాగుతున్నది. ఆదివారం ఆర్డీఎస్ ఆనకట్టకు 4,329 క్యూసెక్కులు ఇన్‌ఫ్లో ఉండగా, ఆనకట్టపై నుంచి దిగువన ఉన్న సుంకేసుల బ్యారేజీకి 3,800 క్యూసెక్కులు చేరుతున్నాయి. ఆర్డీఎస్ ప్రధాన కాల్వకు 529 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం ఆర్డీఎస్ ఆనకట్టలో 8.6 అడుగుల మేర నీటిమట్టం ఉన్నట్లు ఆర్డీఎస్ ఈఈ విజయ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. తుమ్మిళ్ల పథకం పంప్ ద్వారా నీటి విడుదల కొనసాగుతుందని పేర్కొన్నారు. అలాగే కర్ణాటకలోని తుంగభద్ర డ్యాంకు వరద కొనసాగుతున్నది. ఇన్‌ఫ్లో 840 క్యూసెక్కులు ఉండగా, అవుట్‌ఫ్లో 1,929 క్యూసెక్కులు ఉంది. 105.788 టీఎంసీల పూర్తిస్థాయి నీటినిల్వ సామర్థ్యం కలిగిన డ్యాంలో ప్రస్తుతం 13.341 టీఎంసీల నీటినిల్వ ఉన్నది. 1633 అడుగుల గరిష్ఠ నీటిమట్టానికి గానూ ప్రస్తుతం 1592.60 అడుగుల నీటిమట్టం ఉన్నట్లు డ్యాం సెక్షన్ అధికారి రాఘవేంద్ర తెలిపారు.

# గద్వాల కోటపై 'గులాబీ' పాగా

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి గెలుపుపై హర్షాతిరేకాలు
- పటాకులు కాల్చి సంబురాలు
- బీఆర్ఎస్ శ్రేణుల్లో వెల్లివిరిసిన ఆనందం

మల్దకల్, డిసెంబర్ 3: గద్వాల నియోజకవర్గంలో బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి తన సమీప కాంగ్రెస్ అభ్యర్థి సరితపై 7వేల పైచిలుకు మెజారిటీతో గెలుపొందారు. ఆదివారం ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా కార్యకర్తలు, నాయకులు, ప్రజల్లో ఎంతో ఉత్కంఠ నెలకొంది. కౌంటింగ్ మొదలు పెట్టిన ప్పుటి నుంచి ప్రతి రౌండ్‌లో బీకేఎంఆర్ ఆధిక్యత కనబరుస్తూ గెలుపొందారు. దీంతో మల్దకల్ మండల కేంద్రంతోపాటు గ్రామాల్లో కార్యకర్తలు, నాయకులు డ్యాన్సులు చేసి పెద్ద ఎత్తున బాణా సంచా కాల్చారు. అలాగే గ్రామాల్లో వీధుల్లో కూడా బైక్‌లపై ర్యాలీ నిర్వహించి ముఖ్యకూడళ్ల వద్ద పటాకులు కాలుస్తూ జై కేసీఆర్, జై బండ్ల కృష్ణ మోహన్‌రెడ్డి అంటు నినాదాలు చేశారు. మల్దకల్ మండల కేంద్రంతోపాటు తాటికుంట, బిజ్వారం, పాలవాయి, మద్దెలబండ, అమరవాయి, పెద్దొడ్డి తదితర గ్రామాల్లో పార్టీ కార్యకర్తలు, నాయకులు బైక్‌లపై ర్యాలీ తీశారు.

విజయోత్సవ ర్యాలీలో ప్రజలకు అభివాదం చెబుతున్న ఎమ్మెల్యే బండ్ల

తాటికుంటలో ర్యాలీ నిర్వహిస్తున్న బీఆర్ఎస్ కార్యకర్తలు

ధరూర్ వైఎస్సార్ చౌరస్తాలో గులాబీ నేతల సంబురాలు

### బీఆర్ఎస్ నేతల హర్షం

గద్వాల అర్బన్, డిసెంబర్ 3: సాధారణ ఎన్నికల్లో భాగంగా ఆదివారం రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల కౌంటింగ్ కొనసాగింది. అందులో భాగంగా గద్వాల మండలంలోని గోనుపాడు సమీపంలో ఉన్న ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలో రెండు నియోజకవర్గాలకు సంబంధించి ఎన్నికల కౌంటింగ్ జరిగింది. ఈ క్రమంలో గద్వాల అసెంబ్లీ నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి గెలుపుతో కౌంటింగ్ కేంద్రంలో ఉన్న ధరూర్ వైస్ ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి, బీఆర్ఎస్ యువనాయకులు సత్యార్థం రఘునాథ్‌రెడ్డి, చిట్టెం పురుషోత్తంరెడ్డి, మార్లబీడు రాఘవేంద్ర, భాస్కర్‌రెడ్డి, కృష్ణ, రాంగోపాల్, వెంకటేశ్వర్‌రెడ్డి తదితరులు విజయం సింబల్ చూపిస్తూ సంతోషం వ్యక్తం చేశారు.

### తిమ్మప్పస్వామి ఆలయంలో..

మల్దకల్, డిసెంబర్ 3: శాసనసభ ఎన్నికలలో గద్వాల నియోజక వర్గంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి రెండోసారి గెలవడంపై మండల కేంద్రంతోపాటు వివిధ గ్రామాల్లో బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు పటాకులు కాలుస్తూ సంబురాలు చేసుకున్నారు. మండల కేంద్రంలోని ఆదిశిలా క్షేత్రంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు 101 కొబ్బరి కాయలు కొట్టి తమ మొక్కును చెల్లించుకున్నారు. అనంతరం ప్రజలకు స్వీట్లు పంచిపెట్టారు.

### ధరూర్ మండలంలో..

ధరూరు, డిసెంబర్ 3: గద్వాల కోటపై ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్‌రెడ్డి గులాబీ జెండాను ఎగురవేశారు. సమీప ప్రత్యర్థి సరితపై 7,681 ఓట్ల మెజార్టీతో విజయ దుందుభీ మోగించి బీఆర్ఎస్ జెండాను రెపరెపలాడించారు. మొదటి రౌండ్లో ధరూరు మండలంలోని పాగుంట ఆలయ కమిటీ చైర్మన్ నాగర్‌దొడ్డి వెంకట్రామిరెడ్డి నెట్టెంపాడు కౌంటింగ్ ప్రారంభించగా 350 ఓట్ల ఆధిక్యం అందించి విజయ దుందుభీని మోగించింది. మండల కేంద్రంలో గులాబీనేతలు శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు సంబురాలు చేసుకున్నారు. వైఎస్సార్ చౌరస్తా మొత్తం గులాబీ జెండాలు, డీజే డ్యాన్సులతో హోరెత్తింది. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రామన్న, మల్లికార్జున్‌రెడ్డి, దేవరాజు, ఎర్రన్న, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

### బీఆర్ఎస్ శ్రేణుల్లో ఆనందం

గట్టు, డిసెంబర్ 3: గద్వాల బీఆర్ఎస్ అభ్యర్థి బండ్ల కృష్ణ మోహన్‌రెడ్డి గెలుపుతో బీఆర్ఎస్ శ్రేణుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. కొద్ది రౌండ్‌లు మినహా ప్రతి రౌండ్‌లోనూ బీఆర్ఎస్ లీడ్ సాధించడంతో పార్టీ నాయకులు, కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపింది. విజయోత్సవ ర్యాలీలకు ఎన్నికల కోడ్ అడ్డురావడంతో శ్రేణులు తామున్న చోటే ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. బలిగేరలో కృష్ణమోహన్‌రెడ్డి గెలుపు సాధించాలని పార్టీ శ్రేణులు దిగంబరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

# అంబరాన్నంటిన బీఆర్ఎస్ సంబురం

అయిజ, డిసెంబర్ 3: అలంపూర్ నియోజకవర్గంలో ప్రతిరౌండ్‌లోనూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి విజయుడు మెజార్టీ సాధించడంతో గులాబీ శ్రేణులు, సంబురాలు చేసుకున్నారు. ఆదివారం అయిజ పట్టణంతోపాటు మండలంలోని పలు గ్రామాల్లోని వాడవాడలో గులాబీ నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయోత్సవాల్లో పాల్గొన్నారు. బీఆర్ఎస్ ధాటికి కాంగ్రెస్ పార్టీని కూకటివేళ్లతో పెకిలివేయబడిందని పార్టీనేతలు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీని అలంపూర్ ఓటర్లు చిత్తుచిత్తుగా ఓడించడంతో బీఆర్ఎస్ కార్యకర్తల ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. పట్టణంలో బీఆర్ఎస్ కార్యకర్తలు పటాకులు కాల్చి సంబురాలు జరుపుకొన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఎన్నికైన విజయుడును అయిజకు చెందిన నాయకులు, కార్యకర్తలు కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

### బీఆర్ఎస్ గెలుపుపై సంబురాలు

ఉండవెల్లి డిసెంబర్ 3: బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి విజయుడు అత్యధిక మోజార్టీతో కాంగ్రెస్ అభ్యర్థి సంపత్‌కుమార్‌పై గెలుపొందడంతో గ్రామా గ్రామాన బీఆర్ఎస్ శ్రేణులు భారీ బాణసంచా కాలిచి సంబురాలు చేసుకుని స్వీట్స్ పంపిణీ చేశారు. ఎమ్మెల్యే అభ్యర్థి విజయుడు స్వగ్రామం పుల్లూరు నుంచి యువకులు భారీ బైక్ ర్యాలీతో అలంపూర్ చౌరస్తాకు చేరుకుని సంబురాలు చేసుకున్నారు. అలాగే తక్కశిల, ఉండవెల్లి, మారమునగాల, ప్రాగటూర్, బైరాపురం, బొంకూరు, ఇటిక్యాలపాడులోని ప్రధాన కూడళ్లలో సంబురాలు చేసుకున్నారు.

### వడ్డేపల్లి మండలంలో..

వడ్డేపల్లి, డిసెంబర్ 3: బీఆర్ఎస్ అభ్యర్థి విజయుడు 30వేల పైచిలుకు మెజార్టీతో గెలుపొందడంపై మండలంలోని నాయకులు వేర్వేరుగా సంబురాలు జరుపుకొన్నారు. చల్లా నాయకత్వంలో అందరు ఊహించినట్లుగానే అఖండ మెజార్టీ వచ్చిందని ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ కరుణ, రాజోళి వైస్ ఎంపీపీ రేణుక, రవి, నాగులు, మాదన్న, మధు, శ్రీను, రంగస్వామి పాల్గొన్నారు.

### మండలంలో బీఆర్ఎస్‌దే మెజార్టీ

ఇటిక్యాల, డిసెంబర్ 3: అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో ఉమ్మడి మండలంలోని గ్రామాలన్నీ బీఆర్ఎస్ అభ్యర్థి విజయుడికి మెజార్టీని ఇచ్చాయి. మండలంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఒకటి రెండు చిన్నచిన్న గ్రామాల్లో తప్పా అన్ని గ్రామాల్లో ప్రజలు బీఆర్ఎస్‌నే ఆదరించారు. ఆదివారం జిల్లా కేంద్రంలో అల్లంపూర్ నియోజకవర్గ ఎన్నికల లెక్కింపు చేపట్టగా.. మొదటి రౌండ్ ఇటిక్యాల మండలంలో నుంచే ప్రారంభమైంది. మండలంలోని 49 పోలింగ్ కేంద్రాలలో నాలుగైదు పోలింగ్ కేంద్రాలు మినహా అన్ని కేంద్రాలలో బీఆరెస్ అభ్యర్థికే మెజార్టీ వచ్చింది.

### ఎర్రవల్లి చౌరస్తాలో..

ఎర్రవల్లి చౌరస్తా, డిసెంబర్ 3: ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి బలపరిచిన ఎమ్మెల్యే అభ్యర్థి విజయుడు ఆదివారం వెలువడిన ఫలితాల్లో భారీ మెజార్టీతో గెలవడంతో ఎర్రవల్లి మండల కేంద్రంలో సంబురాలు జరుపుకొన్నారు. బీఆర్ఎస్ నేత శ్రీధర్‌రెడ్డి, ఎర్రవల్లి మండల ప్రజాసమితి సభ్యులు ఎర్రవల్లి చౌరస్తాలో పటాకులు కాలుస్తూ, స్వీట్లు పంచిపెట్టారు.

### మానవపాడు మండలంలో..

మానవపాడు, డిసెంబర్ 3: మండలంలోని ఆయా గ్రామాల్లో బీఆర్ఎస్ కార్యకర్తలు పటాకులు కాల్చి డ్యాన్సులు చేశారు. ఆయా గ్రామాల్లోని నాయకులు విజయుడు గెలుపులో కీలకపాత్ర వహించిన ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డిని కలిసేందుకు కార్యకర్తలతో కలసి కర్నూలు పట్టణానికి భయలుదేరి వెళ్లారు.

శాంతిగర్‌లో సంబురాలు జరుపుకొంటున్న బీఆర్ఎస్ శ్రేణులు


నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**CC CAMERAS**

★ CC TV's set కేవలం 8,999/- మాత్రమే 4 no's Cam's, I XVR, 500 GB HDD, 40 Mtr. Cable, Cell No.6303105278, 9866794809.
NT-MBNR

**WANTED**

★రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. 9281452762, 9515108830.
NT-314461

**WANTED**

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-314353-All

**PLOT FOR SALE**

★EMI Plots in Jadcherla, MUDA Approved Layout గజం: రూ. 8,000/-లకే, 100 పడకల ప్రభుత్వ హాస్పిటల్‌కి ఆతి చేరువలో, నెలసరి వాయిదా పద్ధతిలో, రూ. 10,000/-కే ప్లాట్లు పొందవచ్చు. స్పాట్ రిజి||. 7780483434.
NT-314453

**ప్రకటన**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794